


నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
25 జూలై 2024
తెలంగాణ ప్రాంతీయం


## గోదావరి నదిలో పెరుగుతున్న నీటి మట్టం

**వెల్గటూర్,జూలై24(నినాదం న్యూస్):**
పక్షం రోజుల క్రితం వరకు తీవ్ర వర్షాభావంతో గోదావరి నదీ తీరాన ఇసుక మేటలు తేలాయి.గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోటిలింగాల గోదావరి నది తీరంలో ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో గోదావరి నిండుకుండలా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను,మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్నారు.శిధిలావస్థలో ఉన్న ఇళ్లలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదముందని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు.

## పెండిగ్ కేసులపై డిసిపి సమీక్ష



**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం న్యూస్)**
బాలానగర్ డిసిపి కే సురేష్ కుమార్ ఐపిఎస్ జూలై మాసంలో డిసిపి కార్యాలయ పరిధిలోని ఎనిమిది పోలీస్ స్టేషన్లకు సంబంధించిన వివిధ కేసులు, వాటి పరిష్కారాల పై సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులు(ఎస్‌హెచ్ఓ)లు, ఎస్హెలతో డిసిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో డిసిపి చర్చించారు. ఈ సందర్భంగా గ్రేవ్ క్రైమ్ పై రివ్యూ, చీటింగ్, ల్యాండ్ కేసులు ఎకామిక్, అఫెన్స్ కేసులపై రివ్యూ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐల వారిగా ఉన్న కేసుల గురించి, నాన్ బెయిల్ వారింట్ల గురించి, సస్పెక్ట్ షీట్ హిస్టరీ షీట్స్ గురించి, పెండింగ్‌లో ఉన్న కేసులపై కూలంకశంగా చర్చించి దిశ నిర్దేశం చేశారు. వచ్చే బోనాల సందర్భంగా పోలీసులు ప్రజలతో మమేకమై వారితో కలిసి బోనాల పండుగ ప్రశాంత వాతావరణంలో -మిగతా 2లో



# కాలం చెల్లిన జీవోతో అధికార దుర్వినియోగం

- 2018లో జారీచేసిన జిఒతో ఉద్యోగస్తులకు అన్యాయం
- కిందిస్థాయి ఉద్యోగులపై ఉన్నతాధికారి జులుం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై (నినాదం న్యూస్)**
3.7.22024 న సాధారణ నిషేధాజ్ఞలు ఎత్తివేస్తూ జీవో నెంబర్ 80ని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. దీనిలో భాగంగా 40% ఉద్యోగులను బదిలీ చేయాలని జీవో ఇచ్చింది. ప్రత్యేక ఫారెస్ట్ డిపార్ట్మెంట్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, డిపార్ట్మెంట్స్ ఆదాయం ఎక్కువగా వచ్చే డిపార్ట్మెంట్స్‌లో వారి వారి విధివిధానాలకు అనుకూలంగా వారు ట్రాన్స్ఫర్ నిర్ధారించుకోవచ్చు అని, అదేవిధంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో చదలింపు ఉంది, జీవో నెంబర్ 147 టి ఆర్ అండ్ బి జీవో ఫారెస్ట్ 18. 81 ప్రకారం సొంత గ్రైడెన్స్ ప్రకారం బదిలీ చేసుకోవచ్చు. 19.7.24న జరగాల్సిన బదిలీలు, ఒక రోజు ముందే 18 .7.24నబదిలీలు జరగడంతో ఉన్నతాధికారులకు ముడుపులు ముట్టినట్టు కిందిస్థాయి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అంటే 19వ తారీఖున జరగాల్సిన బదిలీలు ముందే 18 తారీకున జరగడమేంటని కిందిస్థాయి ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. 8.7.24న ఈ జీవో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జీవో 18 అనుసరించి జీవో నెంబర్ 36ని 19.7.24న -మిగతా 2లో

## రైతుల సమస్యపై ఆర్డీవో విచారణ

- నల్ల బండ బోడు సాక్షిగా ఆర్డీవో కాళ్లపై పడి ప్రాదేపడిన మహిళ విచారణలో ఏం జరుగునో
- గద్దింపు చర్యలకు పాల్పడుతున్న అధికారులు
- క్వారీ మూసివేత సాధ్యం కాదు..? ఏం కావాలంటూ పదే పదే అడుగుతున్న ఎమ్మార్వో వైనం..?
- వంద మీటర్ల దూరంలో జాతీయ రహదారి...?
- ఎస్సారెస్పీ కాలువ క్వారీకి రోడ్డు..?

**పాలేరు జూలై 24(నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా మోతె మండలం నల్ల బండ గుట్ట సమీపంలోని సర్వే నెంబర్ 161 లో తక్క కంకర మిల్లు వ్యవహారంపై ఆర్డీవో బుధవారం మోతె మండల పరిధిలోని రాఘవాపురంనల్లబండ గుట్ట సమీపంలోని రైతుల పంట పొలాలను ఆర్డీవో పరిశీలించారు. ఈ మేరకు పలువురు రైతులు కంకర మిల్లు యజమాని దౌర్జన్యాలు పంట నష్టం పై ఫిర్యాదు చేశారు. వ్యవసాయ పొలాలలో ఆర్డీవో తో పాటు మోతె తాహసిల్దార్ సంఘమిత్ర తదితరులు హాజరై పంటలను పరిశీలించారు. ఈ మేరకు రైతుల స్టేట్మెంట్లను రికార్డు చేయాలని ఆర్డీవో ఆదేశించడంతో రైతులు మోతె తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అదే సమయానికి మోతె తాహ సిల్దార్ కార్యాలయంలో కంకర మిల్లు యజమాని సిబ్బందితోపాటు ఓ కారులో రుచికరమైన వంటలు భోజన ఏర్పాట్లు చేసి తాహసిల్దార్ తో సంప్రదింపులు జరుగుతూ ఉండగా రైతులు స్టేట్మెంట్లు కోసం వచ్చామని తాసిల్దారును కలవగా స్పందించిన తాహ సిల్దార్ సంఘమిత్ర రైతులను ఉద్దేశించి క్వారీ యజమాని నుండి మీకేమి కావాలి? ఏమనుకుంటున్నారు? మీకేం కావాలి చెప్పండి? అంటూ రైతులను గద్దించే ప్రయత్నం చేశారు. తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో రైతులను ఫోటోలు వీడియోలు తీపించారు. స్టేట్మెంట్ ఇవ్వడానికి వచ్చాం అంటూ రైతులు తెలపగా భూములు ఉన్న వాళ్లు మాత్రమే అది కూడా పాస్ పుస్తకాలు ఉంటేనే స్టేట్మెంట్లు రికార్డు చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో రైతులు గ్రీవెన్స్ లో పదిమంది రైతులు దాకా ఫిర్యాదు చేశామని అందరికీ సమస్య ఉన్నది అందరం స్టేట్మెంట్లు ఇస్తామని భీష్మించి కూర్చున్నారు. దీంతో తహసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్కు స్టేట్మెంట్లు రికార్డు చేయమని ఆదేశించినట్లే ఆదేశించి తీరా స్టేట్మెంట్ పూర్తయిన తర్వాత ఫిర్యాదుదారుల్లో మొదటి ఉన్న వాళ్లు మాత్రమే ఒక్కరే స్టేట్మెంట్ ఇవ్వాలని మిగతా వారికి సంబంధం లేదని తహసిల్దార్ ఫోన్లో సంభాషణల అనంతరం చెప్పటంతో రైతులు ససేమీరా అని తాహసిల్దార్ తో పలుమార్లు చర్చించినప్పటికీ పాస్ పుస్తకం ఉంటేనే స్టేట్మెంట్ తీసుకుంటామని కరాకండిగా చెప్పటంతో చేసేదేమి లేక రైతులు దిగాలుగా ఇంటి ముఖం పట్టారు. రైతులు స్టేట్మెంట్ ఇచ్చే సమయానికి తాహ సిల్దార్ కార్యాలయం నుండి వెళ్లిపోయారు. కాగా నల్లబండ గుట్ట క్వారీ యజమాని ఎస్సారెస్పీ కాలువ ను సైతం కబ్జా చేసినట్లు సుమారు వంద మీటర్ల దూరంలో 365 నేషనల్ హైవే ఉన్నప్పటికీ ఎటువంటి నిబంధనలు పాటించకుండా దర్జాగా బాంబు బ్లాస్టింగ్లకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు నెలనె ల ఆశిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కాగా సుమారు -మిగతా 2లో

## విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లాలి

- వివి పాలెం పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై 24, (నినాదం న్యూస్):**
విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో టాయిలెట్లు, త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ పరిశీలించి, మధ్యాహ్న భోజన తయారువాళ్ళతో సమస్యలు, వారి స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని ఆయన తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో



వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయం తో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని ఆయన తెలిపారు. ఉదయం అల్పాహారం తీసుకోవాలని, సరైన భోజనం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ఆటలపై దృష్టి పెట్టి, శారీరకంగా దృఢంగా ఉండాలని ఆయన అన్నారు. ఇటీవల కల్లూరులో జరిగిన సౌత్ జోన్ క్రీడాపోటీల్లో ఫుట్ బాల్ క్రీడలో మూడో స్థానం పొందిన జట్టు బాలికలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఒ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



# పెండిగ్ కేసులపై డిసిపి సమీక్ష

(మొదటిపేజీ తరువాయి..)

జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. కమ్యూనిటీ పోలీస్‌లో భాగంగా నిశేదిత గుట్కా, మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్ అవేర్నెస్ వంటి వాటిపై కళాశాల విద్యార్థులు, కమ్యూనిటీలలో యాంటీ డ్రగ్స్ టీమ్స్ ఏర్పాటు చేయాలని సెక్టార్ ఎస్ఐ లకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి పి సత్యనారాయణ, బాలానగర్ ఏసిపి హనుమంతరావు, కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్, ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్‌ఓలు, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్‌గా మహేష్, వైస్ చైర్మన్‌గా రాజేందర్

**చొప్పదండి జూలై 24 (నినాదం న్యూస్)** జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో చొప్పదండి మార్కెట్ కార్యాలయంలో జరిగింది. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్‌గా మునిగాల రాజేందర్ , డైరెక్టర్లుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి, కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేష్, జాతరగొండ ఓదయ్య , చిలుక సంజీవ్ లతో పాటు అడ్తిదారుల కోటాలో నుండి యాంసాని సాంబమూర్తి, పట్టూరి కిషన్ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కమిటీ సభ్యులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం,



కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, మణిశంకర్ రెడ్డి, గుండేటి విజయ్, తాండ్ర వేణుగోపాల్, విద్యాసాగర్, బత్తిని తిరుపతి, వడ్లూరి శ్యామ్, బండారి ఆంజనేయులు , జక్కుల జనార్దన్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యపై ఆర్డీవో విచారణ...!

(మొదటిపేజీ తరువాయి..)

70 ఎకరాలలో అటవీ ప్రాంతంలో ఈ క్వారీ నిర్వహించడం వలన 1500 మీటర్ల దూరంలో మరో మూడు గ్రామాల చెరువు ఉన్నప్పటికీ నిబంధనలను పట్టించుకోకుండా దర్జాగా కంకర వ్యాపారం నిర్వహిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నట్లు ప్రాణభయంతో వ్యవసాయ పనులను చేసుకోవాల్సి వస్తుందని రైతులు వ్యవసాయ పనులకు వెళ్లే డొంకను సైతం ధ్వంసం చేసి రాకపోకలకు ఇబ్బందిగా మార్చి భూములను బీడు భూములుగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే వ్యవహారం పై ఆర్డీవో విచారణ సందర్భంగా కొందరు మహిళా రైతులు సైతం ఆర్డిఓ కాళ్ళ మీద పడి ప్రాధేయపడటం రైతుల సమస్యలను తెలియజేస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా గత సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో రైతులు ఫిర్యాదు మేరకు విచారణకు వచ్చిన ఆర్డిఓ స్టేట్మెంట్ల రికార్డుల బాధ్యత స్థానిక తాసిల్దార్ కు అప్పగించడంతో పలువురు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా తాసిల్దారుకు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం చేయలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



# కాలం చెల్లిన జీవోతో అధికార దుర్వినియోగం

(మొదటిపేజీ తరువాయి..)

రిలీజ్ చేస్తే, జీవో నంబర్ 18 అనుసరించి ఒక రోజు ముందే ఎట్టా కండక్ట్ చేస్తారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నిర్వహించే క్యాటగిరి వైజ్‌గా 1.స్పెషల్ డ్యూటీ ఒక సంవత్సర కాలపరిమితి, విలువైన అటవీ సంరక్షణ చేసిన వారికి2. సంవత్సరాల కాలపరిమితి, విఎల్‌ఆర్‌ఎన్‌విఆర్‌ఎ బ్లో,2 ప్రాధాన్యత లేని అటవీ సంరక్షలకు మాత్రం 3. సంవత్సరాలు కాలపరిమితి ఉంటుందని ఈ విధంగా పనిచేసే వాళ్ళందరినీ 40 శాతం మంది నిమాత్రమే తీసి వారిని కౌన్సిలింగ్ చేస్తారు. 3 సంవత్సరాలుగా కుటుంబాలకు భార్యా పిల్లలకు దూరంగా ఉండి భయంకరమైన అడవుల్లో పని చేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. వీయల్‌ఎన్‌ఆర్‌ఏబిఎల్‌ఈ పని చేసే వాళ్లందరినీ 40 ./. మాత్రం తీసి వారికి ఇష్టమైన వాళ్ళకి కౌన్సిలింగ్ ఇచ్చి బదిలీలపై మైదాన ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయడంతో అందరిలో అనుమనాలు రేకిస్తున్నాయి. భద్రాచలం, ఇల్లందు, పాల్వంచ, మర్కోడు గుండాల అటవీ ప్రాంతాల్లో పని చేస్తున్న వారిని వదిలిపెట్టి ముడుపులు అప్పజెప్పిన వారిని మైదాన ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అటవీశాఖ ఉద్యోగుల బదిలీల్లోనూ ఆ అటవీ శాఖ ఉన్నతాధికారి తన చేతివాటం ప్రదర్శించినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా 2024 లో జారీ చేసిన జిఒ 18.81 ఆధారంగా బదిలీలు చేపట్టినట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఆర్థికశాఖ ఇచ్చిన జీఓను పక్కనబెట్టడంతో 19.07, 2024న ఇచ్చిన జీవోను సైతం పక్కనబెట్టి, 2018లో జారీ చేసిన జిఓ నెంబర్ 18 తేదీ 01.06.2018 ఆధారంగా ప్రస్తుతం ఉద్యోగుల బదిలీలను ఆ శాఖ ఉన్నతాధికారి చేపట్టినట్టుగా విమర్శలు విని పిస్తున్నాయి. అయితే 2018లో జారీ చేసిన జిఒ ఆధారంగా ఆయన ఉద్యోగులను బదిలీ చేయడంతో ప్రస్తుతం అటవీశాఖ ఉద్యోగులు కోర్టుకు వెళ్లాలని నిర్ణయించారు. 2018లో జారీ చేసిన జిఒ 18కి సవరణలు చేయాలని అటవీశాఖ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ప్రిన్సిపాల్ సెక్రటరీకి వినతి చేయడంతో జివో. 36, 19, 07.2024కు ప్రిన్సిపల్ సెక్రెటరీ జీవో జారీ చేశారు. ఇక్కడ ఉన్నత స్థాయిలో ఉండి బదిలీలు చేసే. అధికారి వారి కి అనుకూలంగా ముడుపులు ముట్ట జెప్పిన వారికి ఇష్టమైన స్థలాలకు బదిలీలు చేసినట్లు తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ఆ అధికారి కి ఉద్యోగులు అన్న, వారి జీవితాలు అన్న. ఆ ఉన్నతాధికారికి లెక్కలేదు. కనీసం కాంగ్రెస్ మంత్రు లు, ఎంఎల్ఎలతో పాటు ఎవరైనా ఆ శాఖ మంత్రి సిఫా రసు లేఖను తీసుకుపోయినా ఉన్నతాధికారి లెక్కచేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ శాఖలో ఉద్యోగులు వర్సెస్ ఉన్నతాధికారిగా వార్ నడుస్తోంది. కనీసం అయినా అధికారి లో మార్పు రాకపోగా ప్రస్తుతం బదిలీల విషయంలోనూ ఉన్నతాధికారి ఇష్టానుసారంగా వ్యవహారించారని, మంత్రి సంతకం చేసిన జిఒను పక్కనబెట్టి 2018 జిఓ ఆధారంగా ఉద్యోగులను బదిలీ చేశారని ఆ శాఖ ఉద్యో గులు పేర్కొంటున్నారు. ఈ బదిలీల్లోనూ భారీగా ఆవినీ తి జరిగిందని ఉద్యోగులు మంత్రికి ఫిర్యాదు చేసినట్టుగా తెలిసింది. ప్రస్తుతం వీరిద్దరి మధ్య జరుగుతున్న పంచా 'యితీ' ఆటవీశాఖ ఉద్యోగుల్లో చర్చకు దారితీసింది. ప్రస్తుతం ఆట వీశాఖ ఉన్నతాధికారి స్థానంలో వేరొకరిని నియమించాలని మంత్రి సిఎంకు విన్నవించినా సచివాలయంలో పని చేసే ఆ అధికారి అతనికంటే సమర్థులైన అధికారులు లే రని సిఎంను సైతం తప్పుదారి పట్టిస్తున్నట్టుగా తెలిసింది. దీంతోపాటు అటవీశాఖ ఉన్నతాధికారి తాను రిటైర్మెంటకు దగ్గరలోనే ఉండడంతో ఉన్నన్నీ రోజులు తాను చె ప్పిందే వినాలని కిందిస్థాయి ఉద్యోగులకు అధికారులకు హుకుం జారి చేస్తున్నారని వినికిడి.

**కొత్త జిఓ జారీ చేసిన....** 2018లో అప్పటి ప్రభుత్వం జిఓ 18ను జారీ చేసింది. ఆ జిఓలో అటవీశాఖ ఉద్యోగుల కోసం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. దానిలో భాగంగా ఉత్త మ ప్రతిభకనబర్చిన అటవీశాఖ ఉద్యోగులకు గ్రేడింగ్ ఇవ్వాలని దాని ఆధారంగా కౌన్సిలింగ్ చేయాలని, ఏ ఉద్యోగికి ఎంత గ్రేడింగ్ వచ్చిందన్న విషయాలను ఆయా ఉద్యోగులకు తెలపాలని, 15 రోజుల పాటు ఆయా ఉద్యోగుల అభ్యంతరాల స్వీకరణ తరువాత ఈ బదిలీలను చేపట్టాలని 2018, జూన్లో జిఒ 18ను అప్పటి ప్రభుత్వం జారీ చేసింది. దీనికి సంబంధించి ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులు 2018 సెప్టెంబర్లో గెజిట్ రూపంలో వెలువడ్డా యి. అయితే 2018లో వచ్చిన జివో. 18ని అమలు చేయా లంటే ప్రస్తుతం బదిలీలకు సంబంధించి ఆర్థిక శాఖ ఇచ్చిన జి వో. అనుగుణంగా అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వం తరపున పాత జిఓకు సవరణలు చేస్తూ కొత్తగా జిఓ 36, తేదీ 19.07.2024ను జారీ చేశారు.36 జీవో లో వృత్తి నైపుణ్యం ప్రదర్శించినందుకు మార్కులు ఇస్తారు. మార్కులు కాపీని ఉద్యోగులు కు ఇస్తారు. ఆ కాపీ ఇవ్వకుండా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వెబ్సైట్ లో పెట్టి ప్రతి రోజు 17,18,19తేదిల్లో ప్రదర్శించాలి, మెరిట్ ప్రకారం కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించి,ఫస్ట్ మెరిట్ ఉన్నోడికి ఖాళీలు మొత్తం చూపించాలి. వాళ్ళు కోరిన దగ్గర కు ట్రాన్స్ఫర్ చేయాలి. కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించకుండా ఆయన ఇష్టమొచ్చినట్లు అవకాశం ఉన్న బలవంతంగా కొంత మంది పంపించారని ఆరోపణలు. వెల్లువెత్తుతున్నాయి.

**డిప్యుటేషన్ పంపించమన్నా డోంటికేర్**

డిప్యూటేషన్ మీద బదిలీలు చేయాలని ఉన్నా ఇక్కడ మాత్రం భారీగా డబ్బులు చేతులు మారాయని, దీంతో గ్రేడింగ్ లేకుండానే ఇష్టానుసా రంగా బదిలీలు జరిగాయని ఆ శాఖ ఉద్యోగులు మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్టుగా తెలిసింది. దీంతో మంత్రి అవాక్కయినట్టుగా సమాచారం. తాము పాత జి వోకు సవరణలు చేసి జారీ చేసిన జిఓను కాదనీ ఆ శాఖ ఉన్నతాధికారి ఇలా వ్యవహారించడంపై మంత్రి సీరియస్ అయినట్టుగా తెలిసింది. దీంతోపాటు ఇద్దరు, ముగ్గురు అటవీశాఖ అధికారులను డిప్యుటేషన్పై పంపించాలని ఆ ఉన్నతాధికారిని ఆదేశించినా ఇప్పటివరకు మంత్రి మాటను పట్టించుకోలేదని వినికిడి. ఈ నేపథ్యంలోనే మంత్రి ఉన్నతాధికారిపై సీఎం రేవంత్ కు ఫిర్యాదు చేసినట్టుగా తెలిసింది. ఆయన స్థానంలో మరో అధికారినినియమించాలని సిఎంకు విన్నవించినట్టుగా తెలిసింది. అప్పటికే అటవీ శాఖ ఉన్నతాధికారికి మంత్రితో పాటు ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బదిలీలను చేపట్టవద్దని సూచించినా వారి మాట లెక్కచేయని అటవీశాఖ ఉన్నతాధికారి ప్రస్తుతం 2018 సంవత్సరం జూన్లో జారీ చేసిన 18 జిఓ ఆధారంగా బదిలీలను చేపట్టడం విశేషం. అయితే ఈ జిఒలో ఉద్యోగులు పనితీరు, గ్రేడింగ్ ఆధారంగా బదిలీ చేయాలని అధికారులు కోరుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అడవుల్లో ఉద్యోగం చేస్తూ కుటుంబాలను, భార్య పిల్లలను వదిలి పెట్టి, పిల్లల చదువులు గురించి పట్టించుకునే స్థితిలో లేకుండా ఉద్యోగులా నిర్వహించే వాళ్ళ పరిస్థితి దయనీయంగా ఉంది. అటవీ సంరక్షణ కోసం 3 సంవత్సరాలు అడవిలో ఉద్యోగం చేసే వాళ్ళను వాళ్ళు మార్కుల ఆధారంగా అయిన మైదాన ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయాలని కింది స్థాయి ఉద్యోగులు కోరడం గమనార్హం. వర్షాకాలంలో ఉద్యోగం కత్తి సామేనని పాములు, తేళ్లు, క్రూరమృగాలు, వరదలు వస్తాయని. పోడు భూముల వాళ్ళ వల్ల ఇబ్బందులు ఉంటాయని ప్రాణాలు పణంగా పెట్టీ అటవీ సంరక్షణ చేస్తున్న మమ్మల్ని కాదని మైదాన ప్రాంతాలకు చెందిన వాళ్ళను పట్టణాలకు పరిమితం చేసి మాకు అవకాశం మార్కులు ఉండి కౌన్సిలింగ్ లో అర్హత ఉన్న కౌన్సిలింగ్ పారదర్శకంగా చేయకుండా ట్రాన్స్ఫర్‌లు అప్పగించారని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం అక్రమంగా జరిగిన ట్రాన్స్ఫర్ లు అపుచేయాలని మార్కులు, కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించి ట్రాన్స్ఫర్ లు చేయాలని కింది స్థాయి ఉద్యోగులు కోరుతున్నారు.

# టీఎస్‌బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్

**ఖమ్మం, జూలై 24, ( నినాదం న్యూస్):**
టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా త్వరితగతిన ఆమోదించడం జరుగుచున్నదని ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 3, సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో ఒకటి, సుడా పరిధిలో (17), ఫైనల్ లే-అవుట్ల ఆమోదం కొరకై, మొత్తం (21) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ, లే-అవుట్ల అనుమతులను నిర్ణీత



గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిసిపి వికాస్, టిపిఓ సాయిరాం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మెట్‌పల్లి జూలై 24 నినాదం ప్రతినిధి:**
మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.ల సంఖ్య డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని వైద్యులకు సూచించారు.సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటి లోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, డిప్యూటీ(డియంఅండ్‌హెచ్ఓ) శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మన్నలతోనే వ్యాపారం అభివృద్ధి



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**అల్వాల్. జులై 24 (నినాదం న్యూస్)**
అల్వాల్ పట్టణ పరిధి మంగాపురం కాలనీ ఫేజ్ 2 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అందరూ ఐక్యతతో ఉండి వినియోగదారులకు చికన్‌ను పేపర్ రేటుకు అందించి మన్ననలు పొందాలని ఆయన సూచించారు. శుచి శుభ్రత పాటించి నాణ్యత గల ఆహారాన్ని అందించాలని మైనంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అల్వాల్ పోలీస్ స్టేషన్ సిఐ రాహుల్ దేవ్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి చెరకు యాదవ, చెరుకు యాదవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కొండల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిరాజుద్దీన్, సుమన్ నాయక్, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి బలవంత్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణ గౌడ్, నిమ్మ అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి, చిట్టిబాబు, ఇసాక్, కేబుల్ శేఖర్, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**అల్వాల్, జూలై24 (నినాదం న్యూస్)**
అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి , శాధి ముబారక్ పథకంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పథకం పేద ప్రజలకు ఎంతో అండగా ఉంటుందని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అదనంగా ఒక తులం బంగారం కూడా కళ్యాణ లక్ష్మి పథకంలో అమలు చేస్తామన్నారు. దానిని త్వరగా అమలుచేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో విజయ కుమార్, కార్పొరేటర్లు, మీనా ఉపేందర్ రెడ్డి,నాయకులు వియన్ రాజు, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, డిల్లి పరమేశ్, నార్ల సురేష్, శరణగిరి,జావేద్, అఫ్జల్, సాజిద్, బషీర్,పవన్,రేవంత్, శోభన్, సరిత, సులోచన తదితరులున్నారు.

## బదిలీ అధికారులకు వీడ్కోలు

**ఇల్లందు,జూలై24(నినాదం న్యూస్):**
సుదీర్ఘకాలం ఇల్లందు మున్సిపాలిటీలో పని చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలో భాగంగా బదిలీపై వెళ్తున్న జవాన్ ఆంజాద్,జూనియర్ అసిస్టెంట్లు సిహెచ్ శ్రీను,రాజేశ్వర రావు,హెల్త్ శాఖ అసిస్టెంట్ శివకృష్ణ,శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ,టౌన్ ప్లానింగ్ సతీష్ లను పురపాలకులు ఘనంగా సన్మానించారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,కమిషనర్ యాదగిరి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న అధికారులను సన్మానించి వీడ్కోలు పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ..అధికారులు ఇల్లందు మున్సిపాలిటీకి అందించిన సేవలు మరువలేనివని,బదిలీ పై వెళ్ళడం బాధాకరమన్నారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మేనేజర్ అంకుష్ షావలి,డిఈ నవీన్,ఏఈ కుమారస్వామి,ఏఓ శ్రీనివాస్‌రెడ్డి,ఆర్ఐ శ్రీనివాస్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## స్మిత సబర్వాల్‌కు రిజర్వేషన్లు రద్దు చేయాలని ప్రకటించే హక్కు లేదు

- ఎన్‌పిఆర్‌డి నిరసనలో వక్తలు

**తాండూర్ టౌన్ ప్రతినిధి జూలై 24, నినాదం న్యూస్**
వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్‌కు ఎక్కడిదని, వికలాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్పై చర్య తీసుకోవాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షుడు జే దశరథ్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల రిజర్వేషన్లపై స్మిత సభర్వాల్ చేసిన వ్యాఖ్యలపై తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జే దశరథ్ మాట్లాడుతూలి రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారంకు నిదర్శనం అని అన్నారు. కేస్మిత సభర్వాల్‌కు కనీస సామజిక స్పృహ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బండారి అశోక్, మ్యతారి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూర్‌లో కేటీఆర్ బర్త్ డే వేడుకలు

**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం న్యూస్)**



హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద సిరిసిల్ల ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బర్త్ డే సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముల్కనూర్ టౌన్ ప్రెసిడెంట్ శనిగరపు సదానందం మాడిశెట్టి కుమారస్వామి రాగం రమేష్ సల్ఫల తిరుపతి మాడుగుల అశోక్ నూటంకి రాజయ్య గద్ద కుమారస్వామి రచ్చ సంపత్ గురు సమ్మన్న గుడి కందుల రాజు కొత్తగట్టు రజినీకాంత్ జక్కుల రాజు గద్వాల పవన్ శ్రీనాథ్ మౌలానా సూర రవీందర్ అదిలాపురం మొగిలి గోలి రవి సుభాష్ ధర్మ తేజ మొదలగు వారు పాల్గొన్నారు.

## పలు పంచాయతీ కార్యదర్శులు బదిలీ

**ఆళ్లపల్లి జూలై 24 నినాదం న్యూస్**
గత నాలుగు సంవత్సరాల పైబడి ఆళ్లపల్లి మండలంలో వివిధ పంచాయతీల్లో కార్యదర్శులుగా విధులు నిర్వహించినవారు ప్రభుత్వ నిబంధన ప్రకారం బదిలీలో భాగంగా రాయపాడు పంచాయతి కార్యదర్శి రమేష్, అడవి రామవరం జీవన్, రాఘవాపురం వెంకటేష్, పెద్ద వెంకటాపురం సతీష్ పలు పంచాయతీ కార్యదర్శులు బదిలీ కాగా ఇన్చార్జ్ ఎంపీడీవో బత్తిన శ్రీనివాసరావు బుధవారం రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ మండలానికి చేసిన సేవలు అమోఘమని వారన్నారు.

## దశదీన కర్మలో హాజరైన దయానంద్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 24: ( నినాదం న్యూస్ )**
వేంసూరు మండల పరిధిలోని తాటాకులగూడెం - లక్ష్మి నారాయణ పురం గ్రామంలో బుధవారం ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క పీఎస్ భాస్కర్ శర్మ పెద్దనాన్న పురాణం కృష్ణమూర్తి దశ దీన కర్మలో హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి ,వేంసూరు మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి , గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా పళ్ళు పంపిణీ

**అల్వాల్, జూలై 24 (నినాదం న్యూస్)**
టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా అల్వాల్ డివిజన్లోని ఓల్డ్ అల్వాలోని ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు విద్యార్థులకు అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్ ప్రేమ్ కుమార్, శరణ్ గిరి, ప్రవీణ్ సాజిద్ వీరమని తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సులో 2లక్షల నగదు లభ్యం.

**పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్న యువకులు.**



**జమ్మికుంట, జూలై 24(నినాదం న్యూస్) :** పరకాల నుండి హుజరాబాద్ వస్తున్న ఆర్టిసి బస్సులు రెండు లక్షల రూపాయల నగదు ఉన్న ఒక బ్యాగ్ ను ఎవరో ప్రయాణికులు మరచిపోగా అదే బస్సులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు యువకులు ఆ బ్యాగును హుజురాబాద్ పోలీసులకు అందజేసి తమ నిజాయితీని చాటుకున్నారు. రోడ్డుపై వెళ్తుంటే పది రూపాయలు దొరికితే తీసి జేబులో పెట్టుకునే రోజుల్లో రూ.2 లక్షల రూపాయలు దొరికిన ఎంతో నీతి నిజాయితీతో పరుల సొమ్ము పాము వంటిదని భావించి పోలీసులకు అప్పగించి తమ నిజాయితీని చాటుకున్న ఇద్దరు వ్యక్తుల ఉదంతం ఇది. వివరాల్లోకి వెళితే. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో బుధవారం సాయంత్రం పరకాల నుండి హుజూరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్ లో రూ. 2 లక్షలు నగదు లభ్యం కాగా జిల్లాలోని బెజ్జంకి కి చెందిన ఇలా సాగరం ప్రమోద్, రేగొండకు చెందిన మోర ఉదయ్ కుమార్ లు స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పరకాల నుండి హుజూరాబాద్ వస్తున్న బస్ లో ప్రమోద్, ఉదయ్ కుమార్ వస్తుండగా బస్సులో సీటు పైన 2 లక్షలు నగదు ఉన్న బ్యాగును చూసి తెరిచి చూడగా అందులో డబ్బులు కనిపించాయి. వెంటనే ఆ నగదును బస్టాండ్ లోని స్టేషన్ మాస్టర్ కు తెలిపి హుజురాబాద్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సై యూనిస్ అహ్మద్ అలీ కి అప్పగించారు. నగదు రెండు లక్షల రూపాయలు దొరికిన దురాపేక్షతో చూడకుండా ఎంతో నీతి నిజాయితీతో సదరు నగదును తీసుకువెళ్లి పోలీసు స్టేషన్ లో అప్పగించిన విలసాగరం ప్రమోద్, మొర ఉదయ్ కుమార్ లను పోలీస్ అధికారులతో పాటు పలువురు ప్రజలు అభినందించారు. ఆర్టీసీ బస్సు ఎక్కిన వ్యక్తుల టికెట్ల ఆధారంగా, సీసీ కెమెరాల ఆధారంగా సమగ్ర విచారణ జరిపి నిజమైన బాధితులు ఉంటే వారికి తిరిగి సదరు నగదును అందజేస్తామని పోలీసులు ఈ సందర్భంగా తెలిపారు.

## స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నియంత్రించవచ్చు...

**కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని..**



**కోదాడ,జూలై 24(నినాదం న్యూస్):** డ్రైవర్ల స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నియంత్రించ వచ్చునని కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని పేర్కొన్నారు. బుధవారం కోదాడ ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఆవరణలో ప్రమాద రహిత వారోత్సవాలు సందర్భంగా డిపో మేనేజర్ డి. శ్రీహర్ష అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ప్రమాదాల సంభవిస్తున్నాయని, డ్రైవర్లు అప్రమత్తతతో ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. వర్షాకాలంలో వేగ నియంత్రణ చాలా ముఖ్యమని, మూలమలుపుల వద్ద ఓవర్ టేకింగ్ చేయవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించి, స్వీయ నియంత్రణ పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని కోరారు. డిపో మేనేజర్ శ్రీ హర్ష మాట్లాడుతూ... డ్రైవర్లు అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,, ఎం .ఎఫ్ రాజేష్, డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరు కచ్చితంగా పాటించాలి.**

**మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి.**

**సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పట్టణ సీఐ.**



**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్)** ఆన్లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను ఖచ్చితంగా పాటించాలని పట్టణంలోని మడిపల్లి చౌరస్తాలో ప్రజలకు అవగాహన కల్పించిన జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి. బుధవారం ఎస్సై టి వివేక్తో కలిసి సిఐ ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రజలు ఆన్లైన్లో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండా లని అపరిచిత వ్యక్తులకు మీ సమాచారాన్ని ఇవ్వకూడదని ముఖ్యంగా ఎవరైనా మీ మొబైల్ కు లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దని ఒకవేళ చేసిన ఓటీపీ చెప్పవద్దని సీఐ సూచించారు. ప్రజల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా భారీగా డబ్బులు నష్టపో వాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అంతేకా కుండా నేటి యువత గంజాయి సిగరెట్ డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నా రని యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే వరకు కష్టపడి చదువుకొని కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. పట్టణం లో యువకులు త్రిబుల్ రైడ్ చేస్తున్నారని అంతే కాకుండా మైనర్లకు వాహనాలు ఇస్తున్నారని ఇకపై ఇలాంటివి చేస్తే కొత్త చట్టం ప్రకారం శిక్షలు పడతాయని భారీగా జరిమానాలు విధించ బడతాయని వారు తెలిపారు.

# మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి......

**క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలి...**



**బెల్లంపల్లి జూలై 24 (నినాదం న్యూస్):** మత విద్వేశాలను రెచ్చగొడుతు,క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలని ఉత్తర తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులు డిమాండ్ చేశారు.మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకుని,క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ను నిలిపివేయాలని కోరుతు ఉత్తర తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు వినతిప త్రం అందించారు. వారు ఆయనతో మాట్లాడుతు ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా మాధ్యమాల్లో అనేకమైన మతవివాదాలు,మత విమర్శలు జరుగుతున్నాయని,ఒకరి మీద మరొకరు భయంకరంగా విమర్శలు చేస్తు మత శక్తులు ఉన్మాదంగా మారుతు క్రైస్తవమతాన్ని,క్రైస్తవులను విమర్శిస్తు వారి మనో భావాలను కించపరుస్తున్నారని వివరించారు.కొన్ని యూట్యూబ్ ఛానల్స్,ఫేస్ బుక్ లాంటి అనేక మీడియా మాధ్యమాల ద్వారా క్రైస్తవులను కించపరుస్తు,దూషిస్తు భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్రైస్తవ మత విశ్వాసాలను శివశక్తి ఛానల్,ధర్మరక్షణ లాంటి ఇంకా కొన్ని మాధ్యమాల ద్వారా బైబిల్ ను విమర్శిస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మతాల మధ్య రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతు గొడవలు చేయాలని కుట్రలు చేస్తు భయా%శీ%దోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, అలాంటి వారి నుండి క్రైస్తవులకు రక్షణ కల్పించి తమకు న్యాయం చేయాలని,ఎవరి మతాన్ని, గ్రంథాల మీద ఎవరు విమర్శించకుండా చర్యలు తీసుకోవాలని,ఒకవేల అదేవిధంగా వారు చేస్తే ఆ ఛానల్స్ ను నిలిపివేయాల్సిందిగా చర్యలు తీసుకోవాలని కోరారు.క్రైస్తవులను కించపరుస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టేలే చర్యలు తీసుకుంటామని,ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి లకు వివరించి క్రైస్తవులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు.అంతేకాకుండా మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై,అదేవిధంగా క్రిస్టియన్ మతంపై తప్పుడు విమర్శలు చేస్తున్న వారిపై పోలీసు శాఖ క్రిమినల్ కేసులు పెట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఉత్తర తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ ఐపిఎంఆర్ అధ్యక్షులు ఎస్ శ్యామ్యూల్,ఉపాధ్యక్షులు కె ప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఏసుదాస్,మండల ఇంచార్జి రాజేష్,టి పి ఎఫ్ టి అధ్యక్షులు మ్యాత్యువ్, ఎం జార్జ్,జనరల్ సెక్రటరీ బి జోషి,నాయకులు అనిల్ కుమార్,ముత్తినేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బడ్జెట్‌పై నిరసన

**- రైతాంగానికి మొండి చేయి చూపిన మోడీ ప్రభుత్వం**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన**




**హుజూర్ నగర్, జూలై 24(నినాదం న్యూస్ )** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బడ్జెట్ పై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో పలువురు ఏ ఐ కె ఎస్ నాయకులు, రైతులు నల్ల కండువాలు వేసుకొని నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు, ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ మంగళవారం పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబడిన బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ గా వర్ణించారు. 2019 -20 వ్యవసాయానికి 5.46% అప్పటి నుండి తగ్గుతూ తగ్గుతూ 2024 -25 బడ్జెట్లో కేవలం 3.15% కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయినంక ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ ఈ దేశంలో రైతుల ఆదాయం రెండింతలు అయిందని వారు చెప్పారని, కానీ కేటాయింపు లలో సగానికి సగం తగ్గించారన్నారు. ఇలాంటి కేటాయింపుల వలన, సబ్సిడీలు తగ్గి, వడ్డీ రేట్లు పెరుగుతాయని దీనివలన రైతులు, వ్యవసాయ కూలీలు,మధ్యతరగతి ప్రజలు వీధిన పడే పరిస్థితి వస్తుందన్నారు. అనేక సంవత్సరాలుగా రైతాంగం పోరాడుతున్న మద్దతుల గ్యారంటీ చట్టం వూసే లేదని ఉపాధి హామీ పథకం నిధులను తగ్గించారని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు కోట్లల్లో వారి బకాయిలను రద్దు చేశారని,భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన, రుణమాఫీలో పాలుపంచుకుంటూ చెప్పకపోవడం వలన మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమైందని వారన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మామిడి నరసయ్య, జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, బత్తిని మల్లయ్య, కొట్టు మోహన్రావు, ఎల్లావుల రాము, తురక అంజయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై పోరాటాలు ఉధృతం చేయాలి

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్




**మల్కాజిగిరి, జులై 24(నినాదం న్యూస్)** తెలంగాణ రాష్టంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యల పరిష్కారానికై ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలనీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్ అన్నారు. యాప్రాల్ లో బుధవారం డి జంగయ్య అధ్యక్షతన జరిగిన ఆల్వాల్ సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు హామీలిచ్చిందని ఆ హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలనీ పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా లోని వివిధ మండలాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. కౌకూరు గ్రామము సర్వేనెంబర్ 27 లో ఇండ్లు లేని పేదలకు పోరాట ఫలితంగా పేదలకు పట్టాలిచ్చారు. కానీ ప్రభుత్వం పేదలకు పొజిషన్ ఇవ్వలేదని, అట్టి భూములను భూకబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని, పేదలకు పొజిషన్ చూపకుండా ఉంటే సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటలు ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిలు గౌడ్ మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, యాప్రాల్ లోని సర్వే నంబర్ 171లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న, కౌకూరు సర్వే నంబర్ 27 లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న ఆల్వాల్ ఎంఆర్ఓ పట్టించు కోవడం లేదని అన్నారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ కు ఎన్నికైన ఎన్.బాల మల్లేష్ ని సీపీఐ మండల కౌన్సిల్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, అల్వాల్ మండల కార్యదర్శి కె. సహదేవ్, రైతు సంగం జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సిములు, మండల సహాయ కార్యదర్సులు చంద్రయ్య, సల్మాన్ బేగ్, డి.జంగయ్య, నరేంద్ర చారీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ చాలా అద్భుతంగా ఉంది

- **పేదలకు, సామాన్యుని బడ్జెట్**
- **ఆవాస్ యోజన కింద కోటి మందికి ఇండ్లు ఇవ్వటం చాలా గొప్ప విషయం...**
- **మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**



**మల్కాజిగిరి, జులై 24(నినాదం న్యూస్)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ చాలా అద్భుతంగా ఉందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ ఓ ప్రకటన ద్వారా అన్నారు. ఈ కార్పొరేటర్ మాట్లాడుతూ ఇది నిజంగా పేదల బడ్జెట్, సామాన్యుని బడ్జెట్ అని, గతంలో కంటె గొప్పగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం బీహార్, అస్సాం, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు వరద ప్రభావిత రాష్ట్రాలుగా మనం చూస్తున్నాం. కాబట్టి ఈ రాష్ట్రాలను వరదల నుండి కాపాడడానికి బడ్జెట్ లో కేటాయింపుకు ప్రాధాన్యత ఇవ్వడం నిజంగా సంతోషించే దగ్గ పరిణామ మని, అదేవిధంగా పది సంవత్సరాలుగా రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు అమరావతి కోసం 15 వేల కోట్లు ఇవ్వడం హర్షనీయం. ఇంకా మురుగునీరు నుండి వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా సాగునీటిని తయారు చేసుకునే కొత్త పద్ధతి ఏదైతే ఉందో అది నిజంగా ఆమోదయోగ్యం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు చాలా అద్భుతంగా పొందిగ్గా బడ్జెట్ లో కేటాయింపులు చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద కోటి మందికి ఇండ్లు ఇవ్వడం అనేది మామూలు విషయం కాదు. అన్ని గొప్ప నిర్ణయాలు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపారు.

# కళా బృందాల ద్వారా విద్యార్థులకు అవగాహన



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి జులై 24(నినాదం న్యూస్ ):** జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీ ప్రభాకర్ రావు గారి పర్యవేక్షణలో కెరమేరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూలులో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్. ఐ విజయ్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ విజయ్ గారు మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రామచెందేర్, రోహిత్, వెంకటేష్, చంద్రశేఖర్,రజిత, సంఘవి , విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

## గాండ్ల రమేష్ పటేల్ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్ ):** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని గాండ్ల రమేష్ పటేల్ అన్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విమర్శించారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.

# టిఆర్ఎస్ ఎంపీ లేకపోవడంతో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

## బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్



**కోదాడ,జూలై 24(నినాదం న్యూస్):** పార్లమెంటులో టిఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోవడం వల్లనే కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్రస్థాయిలో అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ స్పష్టం చేశారు బుధవారం కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ టిఆర్ఎస్ పాలన హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ఎంపీలు పార్లమెంటులో మాట్లాడి హక్కులు సాధించుకున్నారని పేర్కొన్నారు.. అయితే ఇప్పుడు బిజెపి కాంగ్రెస్ కలసి 16 ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మన రాష్ట్రానికి ఒక పైసా కూడా విడుదల చేయకపోవడం కాంగ్రెస్ బిజెపి ఎంపీల అసమర్ధతను తెలియజేస్తుందన్నారు... సంకీర్తన ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీల మద్దతు తప్పనిసరిగా అవసరమవుతుందని గత లోక్సభ ఎన్నికల్లో ఉద్యమ నేత కేసిఆర్ పదేపదే ప్రజలకు వివరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, భవిష్యత్తులోనైనా టిఆర్ఎస్ తోనే రాష్ట్ర హక్కుల సాధ్యమని ప్రజల భావిస్తున్నారని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిందని అయితే ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు ఈ అంశాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు... ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాట నిర్వహిస్తామన్నారు.

# నిశేధిత గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు!



**కొముర౦ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24(నినాదం న్యూస్ )** కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ., డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలాల్లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ మండలం ఈస్గాంలో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్గాంలోని విలేజ్ నో 8 లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల లో గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ మండల్ ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి 200 గ్రాములు లభ్యమయ్యాయి. సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి ఈస్గాం పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. వాటి విలువ రూ. 6000/- గా ఉంటుందని, గంజాయి నీ మరియు నిందితున్ని ఈస్గాం పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు. ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ. వెంకటేష్ పీసీ లు మధు, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్‌లో జిల్లాస్థాయి భజన పోటీలు



**హుజూర్ నగర్, జూలై 24(నినాదం న్యూస్) :** ఆగస్టు 23,24, 25 తేదీలలో జరిగే రెండు తెలుగు రాష్ట్రాల కలోత్సవజాతరలలో భాగంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని గాంధీ పార్క్ సెంటర్లో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి భజన పోటీలు ఆగస్టు 25వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడునని భజనపోటీల నిర్వాహకులు శ్రీ అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య తెలిపారు. బుధవారం జరిగిన ఆ సంఘం సభ్యుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ భజన పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.6000 /- ద్వితీయ బహుమతి రూ.5000/- తృతీయ బహుమతి రూ.4000/- చతుర్ధ బహుమతి రూ.3000/- పంచమ బహుమతి రూ.2000/- షీల్డ్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి బృందం కు ప్రశంసాపత్రం తోపాటు గురువుకు సన్మానం ఉంటుందని తెలిపారు. భజన పోటీల్లో పాల్గొనువారు ప్రవేశ రుసుము రూ.100 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోగలరని వివరాలకు భజన పోటీల ఆర్గనైజర్ చప్పిడి బిక్షం 9441562007 ను సంప్రదించగలరని తెలిపినారు. ఈ సమావేశంలో సీనియర్ కళాకారులు, ఉత్సవ కమిటీ నిర్వహకులు దొంతగాని సత్యనారాయణ, జొన్నలగడ్డ గోవిందు, ఆకుల రాము పాల్గొన్నారు.

### ఎస్సై ను మర్యాదపూర్వకంగా

## కలిసిన బిజెపి నాయకులు

**ముఖ్యఅతిథిగా జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్**



**కేసముద్రం జూలై 24 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పొదిల్ల నరసింహారెడ్డి ఇంటి ఆవరణంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షత వహించినారు ముఖ్యఅతిథిగా జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ హాజరైనారు సమావేశంలో భారతీయ జనతా పార్టీ విజయవంతంగా దేశంలో మూడవసారి అధికారంలోకి తీసుకువచ్చిన దేశ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు అదేవిధంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికీ అందేలా చేసిన ఘనత కేవలం ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కింది అదే ఉద్దేశంతో ప్రజలందరూ ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారంలోకి ఉండే అర్హత ఉన్నది అని అత్యధిక మెజార్టీతో గెలిపించినారు అని సమావేశంలో నాయకులు అన్నారు అదేవిధంగా మరికొద్ది నెలల్లో స్థానిక సంస్థ ఎన్నికలు రాబోతున్నాయి ప్రతి గ్రామంలో ప్రతి బూతులో ప్రతి వార్డులో వార్డు మెంబర్ నుండి సర్పంచులుగా మరియు ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సింగిల్ విండో డైరెక్టర్లుగా పోటీ చేయాలని కార్యకర్తలకు సూచించారు ప్రతి కార్యకర్త తమ తమ వార్డులలో భారతీయ జనతా పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ప్రజలను భారతీయ జనతా పార్టీకి ఓటు వేచెల చైతన్య పరుస్తూ స్థానిక సంస్థలలో విజయకేతనం ఎగరవేస్తే రాబోయే 2028లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు సమావేశం అనంతరం కేసముద్రం పోలీస్ స్టేషన్ కు ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై మురళీధర్ రాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రడం వెంకన్న వేముల కొమ్మాల్, రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, లంకలపల్లి శ్రీనివాస్, మల్యాల రాములు, ఉప్పునూతల రమేష్, సింగంశెట్టి మధుకర్, నవనీత్ సురేందర్, వీరభద్ర చారి, నునవత్ వెంకన్న, ఎదునూరి మహేందర్, ఏబీవీపీ గణేష్, బోల్లు శీను, అశోక్ గణేష్, సురేష్, భానోత్ సంపత్, మంగిశెట్టి నాగయ్య, ఆకుతోట శివ, బొల్లోజు వీరాచారి, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24(నినాదం న్యూస్ )** దొంగతనాల నియంత్రణకు అసిఫాబాద్ మండల కేంద్రంలోని వ్యాపార సంస్థల , పెట్రోల్ బంక్ , గోల్డ్ షాప్స్ , వైన్ షాప్స్ నిర్వాహకులు తమ సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ సతీష్ అన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు పోలీస్టేషన్ లో వ్యాపార సంస్థల నిర్వాహకులతో సీసీ కెమెరాలపై సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చన్నారు. ఏదైనా సంఘటనలు జరిగితే నేరస్తులను తేలికగా గుర్తుపట్టవచ్చన్నారు. జ్యూయలరీ షాప్స్, కిరాణ దుకాణం,ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సీసీ కెమెరాలను పరిశీలిస్తూ ఉండాలని, పని చేయని సీసీ కెమెరాలను వెంటనే రిపేరు చేయించాలని తెలిపారు.

## శ్రీనిధి గ్లోబల్ స్కూల్లో విద్యార్థులచే క్యాబినెట్ ఏర్పాటు నాయకత్వ లక్షణాలకు తోడ్పాటు.

### బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి.





**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం న్యూస్) :** పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి పాఠశాల స్థాయిలోనే క్యాబినెట్ ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో విద్యార్థులచే ఎన్నికల విధానంతో ఏర్పాటుచేసిన క్యాబినెట్ కార్యవర్గం ఎన్నిక కార్యక్రమానికి జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. పాఠశాల స్థాయిలో ఎన్నికల విధానంలో ఎం పికైన క్యాబినెట్ సభ్యు లందరినీ వారు అభినం దించారు. అనంతరం కార్పోరేటర్ రావుల శేష గిరి, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్‌లు మాట్లా డుతూ పాఠశాల స్థాయి లో ఎన్నికల విధాన మును విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి విలువైన ఓటుతో సేవా గుణం కలిగిన నేతలను ఎలా ఎన్నుకోవా లని అవగాహన కల్పించడం అభినందనీయమ న్నారు. ఎన్నికల ద్వారా ఎం పికైన క్యాబినెట్ సభ్యులందరూ వారి బాధ్యత లను సక్రమంగా నిర్వహించాలని క్యాబినెట్ సభ్యులకు సూచించారు. కార్యక్రమం లో మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు క్యాబినెట్లో ఎంపికైన సభ్యులు పాల్గొన్నారు.

# కొంపల్లి నుండి జేఎన్టీయూ వరకు బస్సు నడపాలి.

### జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కు బిజెపి నేతల వినతి



**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం న్యూస్)** విద్యార్థులు ఉద్యోగస్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను కొంపల్లి నుండి కే పి హెచ్ బీ, జే ఎన్ టి యు వరకు నూతనంగా బస్సులను నడిపించాలని జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులుకు బిజెపి నేతలు వినతిపత్రం అందజేశారు. అందులో భాగంగా మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ జై కే శేఖర్ యాదవ్, బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఇతర నేతలతో కలిసి బుధవారం ఆర్టిసి డిపోకు వెళ్లి మేనేజర్ ఆంజనేయులు కలిసి ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కొంపల్లి నుండి వయా దూలపల్లి, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా, షాపూర్ నగర్, జగద్గిరిగుట్ట మీదుగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి కెపిహెచ్బి జె ఎన్ టి యు వరకు బస్సు నడపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పైన చూపిన రూట్లలో ఆర్టీసీ బస్సులు నడిపించని కారణంగా ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విద్యార్థులు ఉద్యోగస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ రూట్లో నూతనంగా బస్సు సర్వీసులు నడుపుటకు డిపో మేనేజర్ చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ 130 డివిజన్ అధ్యక్షులు శ్రీరాములు, మాజీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎంఎస్ వాసు, విజయ్, మాలాశ్రీ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కిటకిటలాడుతున్న బ్యాంకులు



**వెల్గటూర్,జూలై24(నినాదం న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణ మాఫీ పథకంలో భాగంగా మొదటి విడత అర్హుల లిస్ట్ ఇటీవలే ప్రకటించింది. రుణమాఫీ డబ్బులు తమ ఖాతాలో పడ్డాయా లేదా అనే ఆత్రుతతో నిర్ధారించుకునేందుకు రైతులందరూ బ్యాంకుల బాట పట్టారు.వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్నా కూడా.. ఖాతాలో డబ్బులు జమ అయినట్టు సందేశం అందిన వారు,రుణమాఫీ కాని వారు తమ పట్టాదారు పాసుపుస్తకాలు,ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తామని స్పష్టమైన ప్రకటనలు చేస్తున్నప్పటికీ.. రైతుల్లో ఆత్రుత తగ్గడం లేదు.రైతులు లక్ష లోపు రుణం తీసుకొని అర్హులుగా ఉన్నా కూడా రుణమాఫీ జాబితాలో పేర్లు లేకపోవడంతో బ్యాంకుల్లో వాకబు చేస్తున్నారు.రుణమాఫీ జాబితాలో ఉన్న రైతులు తిరిగిరుణం పొందేందుకు, అలాగే అన్ని అర్హతలు ఉండి రుణమాఫీకి నోచుకోని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతుండడంతో బ్యాంకులన్నీ రైతులతో కిటకిటలాడుతున్నాయి.

# పుట్ట రమేష్ గౌడ్‌కు నివాళులర్పించిన అల్లం నారాయణ

## పుట్ట వినయ్ కుటుంబ సభ్యులకు పరామర్శ




**శేరిలింగంపల్లి :(నినాదం న్యూస్) :** గుండెపోటు తో ఇటీవల మృతిచెందిన లింగంపల్లికి చెందిన పుట్ట రమేష్ గౌడ్ క టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు బుధవారం నివాళులర్పించారు. శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్ తండ్రి పుట్ట రమేష్ గౌడ్ ఈ నెల 14వ తేదీన గుండెపోటు తో మృతిచెందిన విషయం తెలిసిందే. శోకసంద్రంలో ఉన్న వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం అల్లం నారాయణ, ఆస్కాని మారుతి సాగర్ లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లతో కలిసి పరామర్శించారు. లింగంపల్లిలోని వినయ్ కుమార్ నివాసంలో రమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ వినయ్ కుమార్ తండ్రి రమేష్ గౌడ్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ మిత్రపక్షలకు బడ్జెట్లో పెద్దపీట వేసి తెలంగాణకు మొండి చేయి.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిక్షపతి, తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్.



**తొర్రూరు జులై 24 (నినాదం న్యూస్):** నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు తెలిపిన రాష్ట్రాలకు బడ్జెట్ లో పెద్దపీట వేసి తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపటం ఎంతవరకు సమంజసమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, సిపిఐ తొర్రూరు కార్యదర్శి బందు మహేందర్ లు విమర్శించారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూలి ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఎనమిది మంది ఎంపీలు, ఎనమిది మంది ఎమ్మెల్యేలు వుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సుమారు రెండు గంటల పాటు మాట్లాడినప్పటికీ ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రసంగించలేదు అని అన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కు తీవ్ర అన్యాయం జరిగిందని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వ్యవసారంగా నికి, విద్యారంగానికి, పరిశ్రమలకు, ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానికి,ఆదానికి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం పైన అన్ని రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం పైన పోరాటాలు చేయాలని కోరారు. రాష్ట్ర అసెంబ్లీ సమావే శాల్లో కేంద్ర బడ్జెట్ పైన చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెరబోయిన కిరణ్ కుమార్, వ్యవసా య కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, వెంకన్న, యాకయ్య, చంద్రయ్య, వీరన్న, మల్లయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

## -ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు.శ్రేణులు.




**చేవేళ్ళ జులై 24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ, పురపాలక శాఖ మంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు జన్మదిన వేడుకలను బి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం తెలంగాణ మాజీ ఐటి శాఖ మంత్రి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ మాజీ కనీస వేతనాల సలహా మండల చైర్మన్ నారాయణ, మాజీ ఎంపీపీ మంగల్ బాలరాజ్, సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికి ఒకరు కేకులు కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పళ్ళు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.కేటీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అని,అన్నారు. టిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించారని, తెలంగాణ రాష్ట్రంలో ఐటీ తీసుకువచ్చి ఐకాన్‌గా మార్చిన ఘనత కేటీఆర్ అన్నారు. ప్రస్తుతం కేటీర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తీసు కొచ్చిన కంపెనీలు మాత్రమే ఉన్నాయని అన్నా రు. టిఆర్ఎస్ పాలనలో పారిశుద్ధ కార్మికులకు జీతాలు పెంచివారి కళ్ళలో ఆనందాలు నింపినవ్యక్తి అని కొడియారారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి,అక్నాపురం మల్ రెడ్డి, నరహరి రెడ్డి, భాను తేజ, ఊరడి నరసింహులు, మండల ఉపాధ్య క్షుడు రామా గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు చందు మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, కార్యదర్శి, మహేం దర్,ఊరడిరాంప్రసాద్, దండు సత్యం, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరీ నర్సింలు, పలుగుట్ట శ్రీనివాస్ రెడ్డి, గణేష్, కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్,రాజు,తెలుగు శ్రీనివాస్, రాఘవేందర్, ఎల్లేష్, భాస్కర్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

# చదువుల కోసం పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



**చేవెళ్ల జులై 24( నినాదం న్యూస్)::** చేవెళ్ల మండల ఇబ్రహీంపల్లి గ్రామా నికి చెందిన ఎన్ను హరి శంకర్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. అతను చదు వుకున్న చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999- 2000 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అంతా కలిసి, అతన్ని పిల్లల చదువు కోసం ఒక లక్ష 37వేల 500 రూపాయల ఆర్థిక సాయంగా అందజేశారు.

## సుభాష్ నగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలల్లో

# ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

## మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతుల వారి ఉపాధ్యాయులను నియమించకపోవ డంతో విద్యా వ్యవస్థ బలహీన పడుతుందని సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి తెలిపారు. బుధవారం సుభాష్ నగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు సురేష్ రెడ్డిని కలిసి తమ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులను, విద్యా వాలంటీర్ల నైనా నియమించేలా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులతో మాట్లాడి విద్యా వాలంటీర్ లను ఏర్పాటు చేసేలా చూస్తానని ప్రధానోపాధ్యాయులకు భరోసా ఇచ్చారు.తెలంగాణలో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వలేక పోతున్నామని సురేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులైనా ఉపాధ్యాయులను నియమిం చలేక,విద్యా వాలంటీర్స్ లను అందుబాటులోకి ప్రభుత్వం తేలేక పోయిం దన్నారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ చూపి ప్రభుత్వ ఉపాధ్యాయులను లేదా విద్యా వాలంటీరిలోనైనా ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో సాయిబాబా నగర్, సూరా రంకాలనీ, ఎస్ ఆర్ నాయక్ నగర్,బగత్ సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్థానిక డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, యూత్ అధ్యక్షులు జహంగీర్, విజయ్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్‌గూడ లేక్ పార్క్‌ను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, జులై 24(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ సఫిల్ గూడ లేక్ పార్క్ ను హెచ్.ఎం.డి.ఏ, జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి (జాయింట్ ఇన్స్పెక్షన్) బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పార్క్ వెల్కమ్ ఆర్చి, గేట్లు, టైల్స్, లైట్స్, చెట్లు పెంపకం, పిల్లల ఆట వస్తువుల వద్ద, జిమ్ వద్ద సాండ్, పబ్లిక్ టాయిలెట్స్ రిపేర్ తదితర పనుల పైన ప్రతిపాధనలను సిద్ధం చెయ్యాలని అధికారులకు సూచించడం జరిగిందని, త్వరలోనే చెరువును అభివృద్ధి చేస్తామని అధికారులు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎం డి ఏ డి. ఈ రామారావు, ఏఈ కౌశిక్ రెడ్డి, జి.హెచ్.ఎం.సి డి.ఈ మహేష్, ఏ.ఈ దీపక్, ఏఈ వనజ, శివ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డులో కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు



**బెల్లంపల్లి జులై 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో 33వ వార్డు అధ్యక్షులు గుమ్మడి కృష్ణంరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ పి ఎల్ సంస్థ గడి సర్ఫ్ ఆధ్వర్యంలో షంషీర్ నగర్ లోని ఎంపిపిఎస్ ప్రైమరీ పాఠశాల,రాం నగర్ లోని అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పెన్సిల్ లు,ఎరేసర్ లు,నోటు పుస్తకాలు అందజేసారు.అదేవిధంగా ప్రతి విద్యార్థికి బట్టల శుభ్రత గురించి వివరించి10రూపాయల విలువ గల సర్ఫ్ ప్యాకెట్ లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి ట్రేడర్స్ సంస్థ యజమాని సంపత్,సిరాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర అభివృద్ధికి

# అహర్నిశలు కృషి చేస్తా.

### పెద్దవంగర పంచాయతీ కార్యదర్శి సర్వి నరేష్.



**తొర్రూరు జూలై 24 (నినాదం న్యూస్):** పెద్దవంగర మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పెద్దవంగర పంచాయతీ కార్యదర్శి సర్వి నరేష్ అన్నారు. బుధవారం పెద్దవంగర గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా సర్వి నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద వంగర మండలంలోని బొమ్మకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించానని బదిలీపై మండల కేంద్రమైన పెద్దవంగర మేజర్ గ్రామపంచాయతీకి రావడం జరిగిందని పెద్ద వంగర మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా జెఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు

**కొత్తకొండ ఆలయం లో ప్రత్యేక పూజలు**



**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్త కొండ వీర భద్ర స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు ఆలయ అర్చకులు డోలు సన్నాయి వాయిద్యాల తో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పుట్టిన రోజున స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా వుందని,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్థిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆప్యాయత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వీరి వెంట బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,వేలేరు మండల అధ్యక్షులు రాజు,మధుకర్,వినోద్,కవిత,విరన్న, రాజు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# మరోసారి రైతులను మోసం చేసిన కేంద్ర బడ్జెట్

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేల్పూరి రాములు.



**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన2024-25 బడ్జెట్ రైతులకు ఆమోదయోగ్యంగా లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పురి రాములు అన్నారు. బుధవారం ఆయన ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉందని అన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని ఆయన పేర్కొన్నారు. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్ ను సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని పైగా, ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నదను 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. స్వామినాథన్ కమీటి సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి. కొనుగోలుకు చట్టబద్దత కల్పించాలి. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదు. సహకార రంగాన్ని బడా కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు పునుకుంటుంది అని అన్నారు. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు. వడ్డీమాఫీ పథకానికి 2022-23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించింది. రీసెర్చ్ కొరకు 2022-23 సంవత్సరంలో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారు. రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారు. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదు. ఉపాధిహామీ పథకానికి కోతలు పెట్టింది. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుండి ఎన్నికైన 8 మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

# వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి



**చింతపల్లి, జూలై 24(నినాదం న్యూస్)** దివ్యాంగుల పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జెల్లా నరసింహ ఆధ్వర్యంలో దివ్యాంగులు బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఐఏఎస్ పోస్టులలో సివిల్ సర్వీస్ నియామకాల్లో అంగవైకల్యం ఉన్న వారిని పరిగణనలోకి తీసుకోరాదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై ఐటి యాక్ట్ కింద దివ్యాంగుల చట్టపరంగా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిర్యాదు పత్రాన్ని ఏఎస్ఐ చంద్రారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు చీమల వెంకటేష్,, ధర్మానాయక్, జమ్లా నాయక్, నర్రావుల నరేందర్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర జగన్ మాదిగ, నియోజకవర్గ అధ్యక్షులు సందే ఏసు, బూర నరసింహ, ఆదిమల్ల శేఖర్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి , మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ మోడీ కుర్చీ బచావో బడ్జెట్ మాత్రమే. .

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా.

### ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్.



**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రధాని మోడీ కుర్చీ బచావో బడ్జెట్ మాదిరిగా మాత్రమే ఉన్నదని తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపు ధోరణి పాటించడం అమానుష చర్య అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని అనేకమార్లు ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నవించినా మోడీ సర్కారు తెలంగాణా పై కట్ల సాధింపు చర్యలు చేపడుతుందని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపడం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై మోడీ సర్కారుకు ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని వాపోయారు. సబ్ కా సాత్ పెద్ద భోగస్ అని వికసిత భారత్ లో తెలంగాణ రాష్ట్రం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రం లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోయినా ఎందుకు నోరు మెద్పడం లేదని జాన్ ప్రశ్నించారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా అభివృద్ధికి కావలసిన నిధులు తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంలో బిజెపి పార్లమెంట్ సభ్యులుగా ఉన్న రాష్ట్ర ఎంపీలు, కేంద్ర మంత్రులు ప్రధాని మోడీతో పోట్లాడి బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించేలా చూడాలని లేకపోతే రాజీనామా చేయాలన్నారు. తెలుగుదేశం మిత్రపక్షంగా వున్న ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్ లో కావలసినన్ని నిధులు కేటాయించినా, తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎంపీ లు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు చేయకపోయినా పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

## తెలంగాణపై వివక్ష చూపిన కేంద్ర బడ్జెట్

**సిపిఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం**

**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం మంగళవారం రోజు లోక్ సభ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, సిపిఐ నాయకులు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కేంద్ర బడ్జెట్ పై సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి నిధులు తీసుకురాని బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ మండల పార్టీ పక్షాన ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ తన పదవిని కాపాడుకునేందుకే ఆంధ్రప్రదేశ్ కు 15 వేల కోట్లు బీహార్ కు 26 వేల కోట్లు కేటాయించి తెలంగాణకు మొండిచేయి చూపారని అన్నారు. విభజన చట్టంలో ఉన్న ఏ అంశానికి కూడా నిధులు కేటా యించ లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చినా కూడా తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని దీనికి నిరసనగా బడ్జెట్ ప్రతులను ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగల రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆదరి రమేష్ బిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సుంచు కుమారస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రవి నాయకులు బోడ బాలరాజు ఉల్లాల స్వామి మర్మాటి వినోద్ గడ్డం సంతు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటు ముట్టడి పోస్టర్ ఆవిష్కరణ

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేష్ పటేల్**



**కరీంనగర్, జులై 24(నినాదం న్యూస్ )** వచ్చే నెల ఆగస్టు 5,6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈరోజు కరీంనగర్ తెలంగాణ చౌక వద్ద అభివాదం చేశారు కరీంనగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ మాట్లాడుతూ, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సి ఎస్టి, మైనారిటీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్లో బీసీలకు 20 లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి ఈ ప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నంబ, రవీందర్ చారి,బీసీ విద్యార్థి సంఘం నాయకులు సతీష్ కుమార్, ప్రణీత్, తిరుపతి, నగేష్, శివ, నరేష్, సమీర్, రవీందర్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న మున్సిపల్ ఉద్యోగులకు ఘన సన్మానం...



**జమ్మికుంట, జూలై 24 (నినాదం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలో భాగంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉద్యోగులను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేసిన మున్సిపల్ మేనేజర్ భూపాలరెడ్డి హుజురాబాద్ మున్సిపాలిటీకి బదిలీ కాగా, సిరిసిల్ల మున్సిపాలిటీలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న రాజిరెడ్డి జమ్మికుంట మెనేజర్ గా మున్సిపాలిటీకి బదిలీ కాగా, వారితో పాటు బదిలీ అయిన అకౌంటెంట్ విమల, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్, భవర్ సింగ్, బిల్ కలెక్టర్ పాతకాల సంపత్, రామగిరి బాలా గంగాధర్ తిలక్ లు బదిలీ కాగా వారిని ఘనంగా సన్మానించారు. బదిలీల్లో జమ్మికుంట మున్సిపాలిటీకి వచ్చిన వారిని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్ సార్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ సార్, వాణి మేడం, హెల్త్ అసిస్టెంట్ మహేష్ సార్ లతో పాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# నాగార్జున డైరీపై ఆరోపణలు సరికాదు..

**ఆదాయం ముఖ్యం కాదు మాకు ప్రజల ఆరోగ్యమే ముఖ్యం.. మీడియా సమావేశంలో నాగార్జున డైరీ ఏజిఎం.**




**జమ్మికుంట,జూలై24( నినాదం న్యూస్ ):** హుజురాబాద్ లోని పరకాల క్రాస్ రోడ్ లో గల నాగార్జున డైరీ పై కొంతమంది కావాలని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నిందలు వేస్తున్నారని ఎవరైనా సరే డైరీకి వచ్చి పాల ఉత్పత్తులను పరీక్షించి తప్పులుంటే శిక్షించాలంటూ నాగార్జున డైరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జున డైరీ ఏర్పాటు చేసి మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు ఎంతోమంది యువకులతో పాటు దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకున్నారని అన్నారు. తమ ప్రజలకు అందించే పాలను ప్రతినెల శాంపిల్స్ ల్యాబ్ కు పంపించి వారి ఆదేశాల ప్రకారమే స్వచ్ఛమైన పాలన అందిస్తున్నామన్నారు. ప్రజలకు అందించే పాల ఉత్పత్తుల్లో ఎక్కడ రాజీ పడలేదని అన్నారు. తమ డైరీలో పనిచేసే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. తమకు పాలు పోసి రైతు కుటుంబంలో ఆడకూతురు వివాహం జరిగితే వారికి 5000 రూపాయల ఆర్థిక సాయం, పాడి పశువు మరణిస్తే 40 వేల రూపాయలు, వాళ్ళ అమ్మకపుదారులు మరణిస్తే లక్ష రూపాయల ఆర్థిక సాయం తోపాటు డైరీలో పనిచేసే ఉద్యోగులకు పిఎఫ్, ఎస్సై ఎల్ఐసి లాంటి సదుపాయాలు కూడా కల్పిస్తున్నావన్నారు. గతంలో తిప్పారపు సంపత్. ప్రజా ఆరోగ్య సమితి పేరిట పలు అంశాలతో కూడిన లెటర్ ప్యాడ్ ను అందించి 10 రోజుల్లో సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో డైరీ మూసివేయాలని హెచ్చరించారని అన్నారు. అప్పుడు తాను స్వచ్ఛంద సంస్థ నడుపుతున్నానని దాని ఖర్చుల నిమిత్తం రెండు లక్షల ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారని అన్నారు. దానిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అతని పై కేసు నమోదు చేసి జైల్లో వేశారని అదే కక్ష సాధింపులో భాగంగా తమ డైరీ పై ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పాటు నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నాగార్జున డైరీతో సుమారు రెండు లక్షల మంది పాలను తాగుతున్నారని అలాంటి పాలపై తాము పూర్తి జాగ్రత్తతో పనిచేస్తామన్నారు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. పాల నాణ్యతను తెలుసుకోవడానికి ఎప్పటికప్పుడు కొత్త మిషన్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన పాలను అందిస్తున్నామని అన్నారు. నాగార్జున డైరీ పాలపై ఎవరికైనా అపోహలు ఉంటే తమను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని పూర్తి వివరాలు వారికి ఇస్తామని, అవసరమైతే ప్లాంట్ లో పాల తయారీని చూపిస్తామన్నారు. ఇప్పటికే డైరీపై ఆరోపణలు చేసిన వారిపై సీపీకి ఫిర్యాదు చేశామని అన్నారు. నాగార్జున డైరీ ప్రజల ఆదరణతోటే ఇంత గొప్పగా ఎదిగిందని రాబోయే రోజుల్లో మరింత ఆదరణ చూపిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాగార్జున డైరీ సిబ్బంది రజనీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, శివకుమార్, బిక్షపతి, తిరుపతి, రాహుల్, రాజేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే నివాసంలో

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24 న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్బంగా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కేట్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## లాప్రోస్కాఫ్ ద్వారా క్యాన్సర్ గడ్డలు తొలగించిన సంజీవని వైద్యులు



**చింతపల్లి, జూలై 24(నినాదం న్యూస్):** దేవర గ్రామానికి చెందిన నోముల అండాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి దేవరకొండలోని సంజీవని హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. ఆసుపత్రి వైద్యులు కృష్ణ బాధితురాలు కడుపులో అతి భయంకరమైన పెద్ద పెద్ద క్యాన్సర్ గడ్డలు ఉన్నట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు వివరించగా వారు ఎలాగైనా తమ అండాలును కాపాడాలని విన్నపించు కోగా బుధవారం అధునాతన సాంకేతిక నిపుణుల సహకారంతో లాప్రోస్కాఫ్ సర్జరీ ద్వారా అతి సులువుగా క్యాన్సర్ గడ్డలను తొలగించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి అధునాతన వైద్యం చేయించుకోవడానికి హైద్రాబాద్ లాంటి మహా నగరాలలో మాత్రమే లభించే ఈ లాప్రోస్కాఫ్ వైద్య సదుపాయం మారుమూల ప్రాంతమైన దేవరకొండలో ఉండడం, దాని ద్వారా అనేక మంది వ్యాధిగ్రస్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇదే కాకుండా మరిన్ని అధునాతన వైద్య సేవలు సంజీవనిలో పేద ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశామని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సర్జరిలో తనకు సహకరించిన వైద్యులు మత్తు మందు వైద్యులు జవహర్, డా. యుగంధర్, వైద్య సిబ్బంది నాగ, నందు, శివ, మంజుల, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడై పోతే బైండోవర్ చేస్తానని బెదిరింపు

**ముల్కనూర్ ఎస్సై పై సీపీకి బాధితుడి ఫిర్యాదు**



**భీమదేవరపల్లి జూలై 24 (నినాదం న్యూస్):** భూ సమస్యలో తనకు ప్రాణభయం ఉందని, బాధితుడిగా పోలీస్ స్టేషన్ కి వెళ్తే ఎస్సై బైండోవర్ చేస్తానని బెదిరించినట్లు తెలిపాడు. రక్షించాల్సిన, రక్షక భటులే బెదిరింపులకు పాల్పడుతున్నారని మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన పాక సంపత్ ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం ముల్కనూర్ ఎస్సై పై వరంగల్ సీపీ కి ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియాతో తన గోడు వెళ్లబోస్తున్నారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు,హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తఫాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి తండా కు చెందిన పాక సంపత్ అనే వ్యక్తి వ్యవసాయ భూమి హద్దుల విషయంలో తన పక్కనున్న ధరావత్ స్వామి, ధరావత్ సంపత్ చంపుతానని బెదిరిస్తున్నట్లు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 3 న ఫిర్యాదు చేశాడు. కొత్తకొండకు చెందిన ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి నన్ను ఎస్సై పంపించాడని, డబ్బులు ఇవ్వమని అడిగగా, ఇవ్వనని చెప్పాను. ఈనెల 13 న మళ్లీ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇచ్చిన ఫిర్యాదు పై అడుగగా ఆరోజు ఆన్లైన్ రసీదు ఇచ్చినట్లు చెప్పాడు. నా వ్యవసాయ భూమికి సుమారు 50 గజాల దూరంలో నా ప్రత్యర్థి బోరు వేయించే ప్రయత్నం చేయగా నేను అడ్డుకున్నాను. ఈనెల 16 న ఎస్సై నాకు ఫోన్ చేసి బైండోవర్ చేసి,కేసు పెడతానని బెదిరించినట్లు తెలిపాడు. భూమి హద్దుల విషయంలో తనను ఇబ్బందులకు గురిచేసిన ముల్కనూర్ ఎస్సై, కొత్తకొండ చెందిన వ్యక్తి పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశానని బాధితులు పాక సంపత్ మీడియాకు తెలిపారు. దీనిపై ముల్కనూర్ ఎస్సై ని వివరణ కోరగా ఈ వివాదంపై వరంగల్ సిపికి, ఎల్కతుర్తి సీఐ కి వివరణ ఇచ్చిన్నట్లు తెలిపారు.